**పత్రికాప్రకటన** **కాకినాడ, మార్చి 3, 2018.**

పోలవరం ప్రోజెక్ట్ నిర్వాసితులకు నిర్మాణంలో ఉన్న 15 ప్రత్యేక పునరావాస కాలనీలు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు.

శనివారంనాడు కలెక్టరేట్‌కోర్టు హాలు నందు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఎస్‌సి కార్పొరేషన్ శాఖల ద్వారా జిల్లాలో నిర్మాణాలు చేపడుతున్న15 పునరావాస కాలనీలు ఇందుకూరులో 2 పునరావాస కాలనీలు, ముసుళ్ళకుంట, కమ్మలంపాలెం, పోతవరం, నేరుడువలస, పెద్దభీమ్‌పల్లిలో 2 కాలనీలు, గంగవరం, రాయనపేట, కాపవరం, భైరవపట్నం, ఎర్రబోరు, నరసింగపేట, కుమ్మరిలోవలో చపడుతున్న కాలనీల నిర్మాణ ప్రగతిని ఆయా శాఖల అధికారులు, కాలనీ నిర్మాణ ఏజెన్సీలతో జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాసితులకు ప్రత్యేకంగా నిర్మిస్తున్న పునరావాస కాలనీల నిర్మాణ పనులకు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకనూ టెండర్ల ప్రక్రియ పూర్తికాని కాలనీలలో సత్వరమే పూర్తి చేసి, ఆయా నిర్మాణ ఏజెన్సీలు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కాలనీలలో ఇళ్ళ నిర్మాణంతో పాటు ప్రత్యేకంగా ఆయా కాలనీలలో రోడ్లు, డ్రైయిన్లు, విద్యుత్, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలన్నిటినీ పూర్తి చేసి నిర్వాసితులు ఆయా గృహాలలోనికి తరలివచ్చేలా సిద్ధం చేయాలని ఆదేశించారు. గుత్తేదారులు నిర్మాణ పనులు చేపట్టడానికి అవసరమగు ఇసుక, ఐరన్, సిమ్మెంట్, ఇతర సామాగ్రి సరఫరాకు జిల్లా యంత్రాగం తరుపున సహకారం అందించడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోను టెండర్ల ప్రక్రియ పూర్తయిన ప్రతీ కాలనీలో నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అన్ని పునరావాస కాలనీలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి జి.వీరేశ్వరప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్‌ఇ సిఎస్‌ఎన్ మూర్తి, పంచాయతీరాజ్ ఇఇ ఎం.నాగరాజు,ట్రైబల్ వెల్ఫేర్, ఎస్‌సి కార్పొరేషన్, ఇతర శాఖల అధికారులు , గుత్తేదారులు పాల్గొన్నారు.